క్లుప్తంగా

సెప్టెంబర్ 1న విద్రోహదినంగా పాటిస్తాం



నిజామాబాద్‌అర్బన్: సెప్టెంబర్ 1న పెన్షన్ విద్రోహదినంగా పాటిస్తు కలెక్టరేట్ ఎదుట నిరసన కార్యక్రమం చేపడతామని టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు సుమన్ శనివారం అన్నారు. అనంతరం కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఉద్యోగులు నిరసనలో కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో టీఎన్జీవోస్ నాయకులు పాల్గొన్నారు.


సదస్సును విజయవంతం చేయాలి

నిజామాబాద్ సిటీ: అవుట్ సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్‌చేయాలని డిమాండ్ చేస్తూ ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో సెప్టెంబర్ 7న నిర్వహించే సదస్సును విజయవంతం చేయాలని ఐఎఫ్‌టీయూ నాయకులు కోరారు. నగరంలోని ద్వారకానగర్‌లోని పార్టీ కార్యాలయంలో సమావేశం నిర్వహించి పోస్టర్లను ఆవిష్కరించారు. నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నగరంలో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు

నిజామాబాద్ సిటీ: మున్సిపల్ కార్పొరేషన్‌పరిధిలో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. నగరంలోని పలు డివిజన్లలో శానిటేషన్ పనులు సాఫీగా సాగుతున్నాయి. సర్కిల్–4బి పరిధిలో చంద్రశేఖర్‌కాలనీ, కంఠేశ్వర్ బైపాస్, గంగాస్థాన్–2లో డ్రెయినేజీలను శుభ్రంచేశారు. శానిటరీ ఇన్‌స్పెక్టర్ మహ్మద్ షాదుల్లా, జవాన్లు రాజేశ్వర్, ఆంజనేయులు పనులను పర్యవేక్షించారు.

ఉపాధ్యాయులతో సమావేశాలు నిర్వహించాలి



బోధన్: ప్రతి పాఠశాలలో విద్యార్థుల అభ్యసన సామర్థ్యాల పురోగతి పై ఉపాధ్యాయులతో సమీక్ష సమావేశాలు నిర్వహించి దిశా నిర్దేశం చేయాలని బోధన్ ఎంఈవో నాగయ్య హెచ్ఎంలకు సూచించారు. శనివారం పట్టణ కేంద్రంలోని డివిజన్ విద్యాశాఖ అధికారి కార్యాలయం మీటింగ్ హాల్‌లో మండల స్థాయి ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల హెచ్ఎంలతో పాఠశాల నిర్వహణ, విద్యా బోధన అంశాల పై సమావేశం నిర్వహించారు. ప్రతి విద్యార్థి హాజరును ఫేషియల్ యాప్‌లో నమోదు చేయాలని సూచించారు. కార్యక్రమంలో కాంప్లెక్స్ స్కూల్ హెచ్ఎంలు ఆరిఫ్‌ఉద్దీన్, గెజిటెడ్ హెచ్ఎం ఆదినారాయణ, అన్నాగ్రేస్, భూమయ్య, సీఆర్పీలు విజయ్, రేఖ, విజయ, యూసుఫ్, బాబు, శివానంద్ తదితరులు పాల్గొన్నారు.

తల్వేద బ్రిడ్జిపై పారుతున్న వరద



నందిపేట్: మండలంలోని తల్వేద బ్రిడ్జి వద్ద వరద ప్రమాదకరంగా పారుతోంది. ఎగువ ప్రాంతంలో వర్షాలు కురవడంతో శనివారం వరద ఉధృతి తీవ్రస్థాయికి చేరింది. దీంతో తల్వేద–నాళేశ్వర్ గ్రామాల మధ్య ఉన్న బ్రిడ్జి పై నుంచి ప్రమాదకరంగా వరద పారుతోంది. ఉదయం నుంచి వరద ఉధృతి పెరగడంతో పోలీసులు బ్రిడ్జి వద్ద రాకపోకలను నిలిపివేశారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	103,900	వెండి(కిలో)	1,23,500
22 క్యారెట్స్	95,922	– నిజామాబాద్ బిజినెస్	

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్డ్	180
		లైవ్	140
స్కిన్‌లెస్	220	మటన్	800

కూరగాయల ధరలు(రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	16	30	గాజరుగడ్డ	30	60
బెండకాయ	20	40	పచ్చిమిర్చి	25	50
బీరకాయ	40	80	దోసకాయ	20	40
దొండకాయ	30	60	ఆలుగడ్డ	20	40
బీర్నీసుకాయ	80	140	గోబిగడ్డ	15	30
కాకరకాయ	20	40	గోబిపువ్వు	25	50
వంకాయ	40	80	బీట్‌రూట్	30	60
పాలకూర	40	80	కరివేపాకు	40	80
మెంతికూర	70	120	చామగడ్డ	30	60
కొత్తిమీర	50	90	చిక్కుడుకాయ	40	80
పుదీనా	40	80	గోరుచిక్కుడు	40	80
క్యాప్సికం	40	80			

–సుభాష్‌నగర్

జాబితాల్లో అభ్యంతరాలు సరిచేస్తాం

- ఆర్డీవో రాజేంద్రకుమార్
- జీపీల్లో అందుబాటులో ఉంచిన ముసాయిదా ఓటరు లిస్ట్‌పై సమీక్ష



డిచ్‌పల్లిలో మాట్లాడుతున్న ఆర్డీవో రాజేంద్రకుమార్

డిచ్‌పల్లి: స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియలో భాగంగా జీపీల్లో అందుబాటులో ఉంచిన ముసాయిదా ఓటరు జాబితా, పోలింగ్ కేంద్రాలపై వచ్చిన అభ్యంతరాలను పరిశీలించి సరిచేస్తామని నిజామాబాద్ ఆర్డీవో రాజేంద్రకుమార్ సూచించారు. శనివారం డిచ్‌పల్లి మండల పరిషత్ కార్యాలయంలో మండలంలోని అన్ని రాజకీయ పార్టీల అధ్యక్షులు, సీనియర్ నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ.. అన్ని జీపీల్లో ఇప్పటికే ముసాయిదా ఓటరు జాబితా అందుబాటులో ఉంచామన్నారు. పార్టీల నాయకులకు ఓటరు జాబితా, పోలింగ్ బూత్ ల వివరాలను అందజేసి వాటిపై అభ్యంతరాలను స్వీకరించారు. రాజకీయ నాయకులు సూచించిన అభ్యంతరాలను పరిశీలించి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సరిచేస్తామన్నారు. సెప్టెంబర్ 2న తుది ఓటరు జాబితా విడుదల చేస్తామన్నారు.



మోపాల్‌లో.. ఎంపీడీవో రాములు నాయక్

కార్యక్రమంలో నిజామాబాద్ డీఎల్‌పీవో శ్రీనివాస్, ఎంపీడీవో రాజ్‌వీర్, తహసీల్దార్ సతీశ్‌రెడ్డి, ఎంపీవో శ్రీనివాస్‌గౌడ్, కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ, ఎంఐఎం, బీఎస్పీ, ఆమ్‌ఆద్మీపార్టీ, ఇతర గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

మోపాల్‌లో..

మోపాల్: మండల పరిషత్ కార్యాలయంలో డ్రాఫ్ట్ ఓటరు జాబితాపై గుర్తింపు పొందిన అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఎంపీడీవో రాములు నాయక్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇటీవల విడుదలైన డ్రాఫ్ట్ ఫొటో ఓటరు జాబితాపై అభ్యంతరాల గురించి చర్చించారు. ముఖ్యంగా కుటుంబ సభ్యులందరూ ఒకే వార్డులో ఉండే విధంగా చూడాలని పార్టీల ప్రతినిధులు సూచించారు. జీపీలకు సంబంధించి 192 పోలింగ్ కేంద్రాలు, ఎంపీటీసీ, జెడ్పీటీసీ స్థానాలకు సంబంధించి 62 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయన్నారు. సెప్టెంబర్ 2న తుది ఓటరు జాబితా విడుదల చేస్తామన్నారు.

సమావేశంలో ఎంపీవో కిరణ్‌కుమార్, ఆయా పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

సిరికొండలో..

సిరికొండ: మండల పరిషత్ కార్యాలయంలో ఓటరు జాబితాపై ఎంపీడీవో మనోహర్‌రెడ్డి రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం నిర్వహించారు. ఓటరు జాబితాలో ఏవైనా తప్పులు, మార్పులు, చేర్పులు, అభ్యంతరాలు ఉంటే తెలపాలని సూచించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ మండలాధ్యక్షులు బాకారం రవి, శ్రీనివాస్, భూషణ్‌రెడ్డి, సంతోష్ రెడ్డి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



సిరికొండలో.. ఎంపీడీవో మనోహర్‌రెడ్డి

ఆపత్కాలంలో అండగా ఎంపీ అర్వింద్ ధర్మపురి



ధర్పల్లిలో వరద బాధితులకు నిత్యావసర కిట్లను అందజేస్తున్న బీజేపీ జిల్లా అధ్యక్షుడు



నిత్యావసర కిట్లను అందుకుని భావోద్వేగంతో కంటతడి పెడుతున్న వరద బాధితులు

డిచ్‌పల్లి/ ఇందల్వాయి: జిల్లాలో కొన్ని రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా సిరికొండ, ధర్పల్లి, ఇందల్వాయి మండలాల్లో వర్షాలు, వరదల కారణంగా తీవ్ర నష్టం జరిగింది. వర్షాలు, వరద ముంపుతో నిరాశ్రయులైన ప్రజలకు నిజామాబాద్ ఎంపీ అర్వింద్ తన ఫౌండేషన్ ద్వారా అండగా నిలిచారు. వర్షాలు, వరద బాధితులకు అర్వింద్ ధర్మపురి ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం 500 నిత్యావసర కిట్లను పంపిణీ చేశారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు దినేష్ పటేల్ కులాచారి, మాజీ జెడ్పీటీసీ కర్క గంగారెడ్డి, ఆయా మండలాల బీజేపీ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తల చేతుల మీదుగా బాధితులకు నిత్యావసర కిట్లను అందజేశారు.

బాధితులను ఆదుకోవాలి

ఇందల్వాయి: వరద బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు దినేశ్ కులాచారి డిమాండ్ చేశారు. ఇందల్వాయి మండలంలోని వరద బాధిత ప్రాంతాల్లో ఆయన పర్యటించారు. జీకే తండాలో బాధితులకు ఎంపీ అర్వింద్ ఫౌండేషన్ ద్వారా నిత్యావసర సరుకులను అందించారు. బీజేపీ మండల అధ్యక్షుడు సత్యనారాయణ, ఉపాధ్యక్షుడు చిన్ను, మహిళా అధ్యక్షురాలు సవిత, నాయకులు కేపీ రెడ్డి, నాయిడి రాజన్న, జగత్‌సింగ్, శ్రావణ్ తదితరులు ఉన్నారు.



జీకే తండాలో సరుకులు అందిస్తున్న దినేశ్

సిరికొండ/ ధర్పల్లి: సిరికొండ మండలంలోని కొండూర్ గ్రామంలో వరద బాధితులను బీజేపీ జిల్లా అధ్యక్షుడు దినేశ్ కులాచారి పరామర్శించారు. ఎంపీ అర్వింద్ ఫౌండేషన్ ద్వారా పంపిన సరుకులను బాధితులకు ఆయన అందజేశారు. పార్టీ నాయకులు పాల్గొన్నారు. ధర్పల్లి మండలంలోని వాడి, బీరప్ప తండా, నడిమి తండా, లక్ష్మి చెరువు తండాలో భారీ వర్షాల వల్ల నష్టపోయిన పంటలను దినేశ్ కులాచారి పరిశీలించారు. అర్వింద్ ధర్మపురి ఫౌండేషన్ ద్వారా నిత్యావసర సామాగ్రిని బాధితులకు అందించారు. నాయకులు కర్క గంగారెడ్డి, మహిపాల్, ప్రదీప్ రెడ్డి, గంగాదాస్ తదితరులు పాల్గొన్నారు.

అందించిన సేవలతోనే గుర్తింపు



సర్వేయర్ స్వామిని సన్మానిస్తున్న తహసీల్దార్



శ్రీనివాస్ శర్మ దంపతులను సన్మానిస్తున్న బ్రాహ్మణ సంక్షేమ సంఘం ప్రతినిధులు

సిరికొండ/ సుభాష్‌నగర్/ మోపాల్: ఉద్యోగ నిర్వహణలో అందించిన సేవలతో తగిన గుర్తింపు వస్తుందని తహసీల్దార్ రవీందర్‌రావు అన్నారు. మండలంలో సర్వేయర్‌గా విధులు నిర్వహించి పదవీ విరమణ పొందిన నరసింహస్వామిని కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. ఉప తహసీల్దార్ గంగాధర్, ఎమ్మార్పై గంగరాజం, ఏఆర్ఐ నాగన్న, సిబ్బంది పాల్గొన్నారు. నవీపేట్ మండలంలోని నాగేపూర్ జెడ్పీహెచ్ఎస్‌లో తెలుగు ఉపాధ్యాయుడు చిత్కల శ్రీనివాస్ శర్మ ఉద్యోగ విరమణ సందర్భంగా తెలంగాణ బ్రాహ్మణ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు శశికాంత్ కులకర్ణి, పూర్వ అధ్యక్షుడు కిరణ్ దేశ్‌పాండే, కోస్లీ చంద్రశేఖర్, గుండే రావు, రమేశ్, అశోక్ శర్మ, ప్రాణేశ్వర్‌రావు, తదితరులు పాల్గొన్నారు. మోపల్ మండలంలోని సిర్‌పూర్ ప్రాథమిక పాఠశాల హెచ్ఎం నాగమణి పదవీ విరమణ సందర్భంగా తెలంగాణ టీచర్స్ యూనియన్ జిల్లాశాఖ పక్షాన ఘనంగా సన్మానించారు. ఎంఈవో గేమ్‌సింగ్, టీటీయూ జిల్లా అధ్యక్షుడు లాటికర్ రావు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు వెంకట లక్ష్మీ, ప్రసాద్, ఉన్నత పాఠశాల హెచ్ఎం సత్యనారాయణ, వీడీసీ సభ్యులు, ఉపాధ్యాయులు వసంత, అనురాధ, గంగాప్రసాద్, విద్యార్థులు పాల్గొన్నారు.

సొంత నిధులతో కల్వర్టుకు మరమ్మతులు



ఇందల్వాయి: ఇటీవల కురిసిన భారీ వర్షాలకు జీకే తండాలో దెబ్బతిన్న కల్వర్టును తండాకు చెందిన యువకులు సొంత నిధులతో శనివారం మరమ్మతులు చేపట్టారు. రాకపోకలు సాగించేందుకు ప్రధాన మార్గం కావడంతో యువకులంతా కలిసి రాళ్లు పేర్చి మట్టిపోసి కల్వర్టుకు పడిన గండిని పూడ్చారు. కల్వర్టును బాగు చేసిన యువకులను తండావాసులు అభినందించారు.

వీధి వ్యాపారులకు ఉచిత శిక్షణ

నిజామాబాద్ సిటీ: మెప్మా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వీధి వ్యాపారులకు జిల్లాకేంద్రంలోని అంబేడ్కర్ భవన్‌లో ఉచిత శిక్షణ నిర్వహించారు. కార్యక్రమానికి మున్సిపల్ అడిషనల్ కమిషనర్ రవీంద్రసాగర్ హాజరై మాట్లాడారు. వీధి వర్తకులు నాణ్యమైన ఆహార పదార్థాలు విక్రయించాలన్నారు. వారికి కేటాయించిన స్థలాల్లోనే క్రయ, విక్రయాలు జరపాలన్నారు. శుభ్రత, నాణ్యమైన పదార్థాలు వాడటం ఎంతో ముఖ్యమన్నారు. కార్యక్రమంలో టీపీఆర్‌వో రమేశ్, మెప్మా సీవోలు అశోక్ కుమార్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగులకు పదవీ విరమణ తప్పనిసరి

ఖలీల్‌వాడి: ప్రతి ఉద్యోగికి పదవీ విరమణ తప్పనిసరి అని సీపీ పోతరాజు సాయిచైతన్య అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని సీపీ కార్యాలయంలో పదవీ విరమణ పొందిన పోలీసులను సీపీ ఘనంగా సన్మానించారు. పోలీస్ శాఖలో ఎంతో పని ఒత్తిడితో విధులు నిర్వహించి, ఎలాంటి రిమార్కు లేకుండా పదవీ విరమణ చేయడం గొప్పవిషయమన్నారు. పదవీ విరమణ పొందిన డి.ఎల్లయ్య గౌడ్(సీఐ, వీఆర్, నిజామాబాద్), టి. నర్సింలు(ఎస్సై, సీసీఆర్‌బీ), ఎల్.యాకుబ్‌రెడ్డి (హెడ్ కానిస్టేబుల్, టాస్క్‌ఫోర్స్, నిజామాబాద్)ను సీపీ సన్మానించి జ్ఞాపికలను అందజేశారు. కార్యక్రమంలో డీసీపీ బస్వారెడ్డి, రిజర్వు సీఐ శ్రీనివాస్, తిరుపతి, ఆఫీస్ సూపరింటెండెంట్ శంకర్, బషీర్ అహ్మద్, షకీల్ పాషా ఉన్నారు.



పోలీసులను సన్మానించిన సీపీ సాయిచైతన్య

సీసీ కెమెరాలతో నేరాల నియంత్రణ

- నిజామాబాద్ ఏసీపీ రాజా వెంకట్‌రెడ్డి

మోపాల్: సీసీ కెమెరాలతోనే నేరాలను నియంత్రించవచ్చని నిజామాబాద్ ఏసీపీ రాజా వెంకట్‌రెడ్డి అన్నారు. మేము సైతం కార్యక్రమంలో భాగంగా శనివారం మండలంలో కమ్యూనిటీ ప్రోగ్రాంలో భాగంగా వడ్డెర కాలనీలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ.. ఒక్క సీసీ కెమెరా వంద మంది పోలీసులతో సమానమని అన్నారు. నేరాల అదుపునకు ప్రజల సహకారం ఉండాలన్నారు. గ్రామాల్లోని ప్రధాన చౌరస్తాలు, వ్యాపారవర్గాలు తప్పనిసరిగా సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకుని పోలీస్‌శాఖకు సహకరించాలని సూచించారు. గ్రామాల్లో అనుమానాస్పద వ్యక్తులు సంచరిస్తే వెంటనే సంబంధిత పోలీసులకు సమాచారమివ్వాలన్నారు. ముఖ్యంగా గస్తీ దళాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. కాగా వడ్డెర కాలనీలో మూడు సీసీ కెమెరాలు, మోపాల్ మండల కేంద్రంలో 4, ప్రెసిడెన్సీ స్కూల్ వద్ద 2 సీసీ కెమెరాలను గ్రామస్తుల సహకారంతో ఏర్పాటు చేశామని ఎస్సై జాడె సుస్మిత తెలిపారు. కార్యక్రమంలో రూరల్ సీఐ సురేశ్‌కుమార్, గ్రామ పెద్దలు, ఇటుక బట్టీల అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.



గ్రామస్తులతో ఏసీపీ, సీఐ, ఎస్సై

నిబంధనల ప్రకారం వాహనాలు నడపాలి

డిచ్‌పల్లి: వాహనదారులు నిబంధనల ప్రకారం వాహనాలు నడిపి ప్రమాదాలకు దూరంగా ఉండాలని ట్రాఫిక్ సీఐ ప్రసాద్ సూచించారు. శనివారం డిచ్‌పల్లి మండలం బర్ధిపూర్ శివారులో నిజామాబాద్–హైదరాబాద్ ప్రధాన రహదారిపై ట్రాఫిక్, రిజర్వు, స్పెషల్ ఫోర్స్ పోలీసులతో కలిసి వాహనాల తనిఖీ చేపట్టారు. హెల్మెట్ లేని వాహనదారులకు, యూనిఫాం లేని ఆటో డ్రైవర్లకు, సరైన రిజిస్ట్రేషన్ పత్రాలు లేని వారికి జరిమానాలు విధించారు. తనిఖీల్లో ఆర్ఐ వినోద్, ట్రాఫిక్ ఎస్సైలు వంశీకృష్ణ రెడ్డి, రహమతుల్లా ఖాన్, ఏఎస్సై అనిల్, హెడ్‌కానిస్టేబుళ్లు సుదర్శన్, కేశవ్, కానిస్టేబుళ్లు రమేశ్, కిరణ్, సిబ్బంది పాల్గొన్నారు.



వాహనాలను తనిఖీ చేస్తున్న పోలీసులు

నష్టపోయిన బాధితులను ఆదుకోవాలి



వాడిలో బాధితులతో మాట్లాడుతున్న నాయకులు



డిచ్‌పల్లిలో మాట్లాడుతున్న వేల్పూర్ భూమయ్య

ధర్పల్లి: భారీ వర్షాలతో పంటలు నష్టపోయిన రైతులకు, ఇల్లు కూలిపోయిన బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలని సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ రాష్ట్ర సెక్రెటేరియట్ సభ్యుడు వి. ప్రభాకర్ డిమాండ్ చేశారు. శనివారం సీపీఐ (ఎంఎల్) నాయకులు మండలంలోని వాడి గ్రామాన్ని సందర్శించి వరద బాధితులతో మాట్లాడి వారి పరిస్థితిలను అడిగి తెలుసుకున్నారు. అలాగే వరదల వల్ల నష్టపోయిన పంటలను పరిశీలించారు. ప్రభుత్వం ఇల్లు కోల్పోయిన బాధితులు, పంటలు నష్టపోయిన రైతులకు పరిహారం అందించాలన్నారు. నాయకులు రామకృష్ణ, దేవరాం, సురేశ్, రమేశ్, సాయి రెడ్డి, లింబాద్రి, కిశోర్ తదితరులు పాల్గొన్నారు.

డిచ్‌పల్లిలో..

డిచ్‌పల్లి: వర్షాలకు పంటలు నష్టపోయిన రైతులు, వరద ముంపునకు గురై అన్నివిధాల నష్టాలకు గురైన ప్రజలను ప్రభుత్వం ఆదుకోవాలని ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షుడు వేల్పూర్ భూమయ్య డిమాండ్ చేశారు. డిచ్‌పల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.25 వేల నష్ట పరిహారం అందించి ఖరీఫ్ పంటకు తీసుకున్న అప్పులను మాఫీ చేయాలన్నారు. సమావేశంలో జేపీ గంగాధర్, వాసరి సాయినాథ్, గంగాదాస్, జే.గంగారాం తదితరులు పాల్గొన్నారు.

జిల్లా కేంద్రంలో..

నిజామాబాద్ సిటీ: జిల్లాలో కురిసిన భారీ వర్షాల వల్ల నష్టపోయిన రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని సీపీఐ జిల్లా కార్యదర్శి సుధాకర్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ.. ఇటీవల వరుసగా కురిసిన భారీ వర్షాలకు వందల ఎకరాల్లో పంట నష్టం జరిగిందన్నారు. వరి, సోయా, ఇతర పంటల రైతులు తీవ్రంగా నష్టపోయారని తెలిపారు. వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి పంట నష్టం అంచనావేయాలన్నారు. ఎకరానికి రూ.30 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. వర్షాలకు పంట నష్టపోయిన రైతులకు ప్రభుత్వం నష్టపరిహారం అందించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి రమేశ్‌బాబు కోరారు. జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో మాట్లాడుతూ..గోదావరి పరివాహక ప్రాంతంలో పంటలు పోయిన రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలన్నారు. కార్యక్రమంలో నాయకులు గణేశ్, సాయిలు, సునీల్, విఠల్, నరేశ్ తదితరులు పాల్గొన్నారు.

బాధితులకు అండగా దాతలు




బాధితులకు నిత్యావసర సరుకులు అందిస్తున్న మైలారం రైతులు, యువకులు



సిరికొండ : కొండూర్ గ్రామంలోని వరద బాధితులకు గ్రామస్తులతో పాటు మండలంలోని వివిధ గ్రామాలకు దాతలు అండగా నిలుస్తున్నారు. బాధితులను ఆదుకునేందుకు గ్రామస్తులు విరాళాలు సేకరించగా మూడు రూ. లక్షల వరకు వచ్చాయి. గ్రామానికి చెందిన లింబారెడ్డి అనే రైతు రూ. లక్ష అందించారు. మైలారం గ్రామానికి చెందిన రైతులు 20 క్వింటాళ్ల బియ్యం, నారాయణపల్లె గ్రామస్తులు 35 కుటుంబాలకు నిత్యావసర సరుకులు, రావుట్ల గ్రామానికి చెందిన నవయువ యూత్ సభ్యులు పది క్వింటాళ్ల బియ్యం అందజేశారు. కొండూర్ గ్రామానికి చెందిన అయ్యప్ప భక్తులు వంద దుప్పట్లు బాధితులకు అందించారు. ప్రభుత్వం తరపున ఒక్కో కుటుంబానికి 25 కిలోల బియ్యం, కిలో పప్పు అందజేశారు. గ్రామానికి చెందిన యువకులు, గ్రామస్తులు వంట చేసి బాధితులకు ఇంటింటికి వెళ్లి అందిస్తున్నారు.

ధర్పల్లిలో..



ధర్పల్లి: మండలంలోని వరద ప్రభావిత ప్రాంతాలైన వాడి, బీరప్ప తండా, నడిమి తండాలో ప్రభుత్వం తరఫున అందించిన నిత్యావసర సరుకుల కిట్లను తహసీల్దార్ శాంత శనివారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో లక్ష్మారెడ్డి, ఆర్ఐ రాజేశ్వర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆర్మూర్ బాలరాజ్ తదితరులు ఉన్నారు.

తెయూ ఎన్ఎస్‌యూఐ నూతన కమిటీ ఎన్నిక



మహేశ్‌కు నియామకపత్రం అందజేస్తున్న శ్రీశైలం

తెయూ(డిచ్‌పల్లి): ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర అధ్యక్షులు ఎడవెల్లి వెంకటస్వామి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేణురాజ్ ఆదేశాల మేరకు శనివారం తెయూ ఎన్ఎస్‌యూఐ నూతన కమిటీని ఎన్నుకున్నారు. తెయూ ఎన్ఎస్‌యూఐ కమిటీ నూతన అధ్యక్షుడిగా చౌదర్‌పల్లి మహేశ్, ఉపాధ్యక్షులుగా అరుణ్ తేజ, జనార్దన్, శివప్రసాద్, ప్రధాన కార్యదర్శులుగా ఇల్యాస్, అనిల్, తిరుపతి, శివ, బాలాజీ, సంయుక్త కార్యదర్శులుగా జయంత్, సృజన్, సునీల్, సోషల్ మీడియా కోఆర్డినేటర్‌లుగా దినేశ్, మధు, సభ్యులుగా నితిన్, తరుణ్, మధు, రాజేందర్, కళ్యాణ్, శ్రావణ్, గోవింద్, ముఖేష్, శివ ఎన్నికైనట్లు మాజీ అధ్యక్షులు బానోత్ సాగర్ నాయక్, శ్రీశైలం తెలిపారు. నూతన కమిటీకి వారు నియామకపత్రం అందజేశారు.

కోతకు గురైన రోడ్లకు మరమ్మతులు



మొండి వాగు వంతెన వద్ద మొరం పోయిస్తున్న నాయకులు



సర్పల్లి తండా చెరువు కట్ట తెగకుండా మరమ్మతులు చేపడుతున్న స్థానికులు

సిరికొండ: మండలంలోని కొండాపూర్ గ్రామ పరిధిలో కోతకు గురైన రోడ్లకు ఎమ్మెల్యే భూపతిరెడ్డి ఆదేశాలతో కాంగ్రెస్ నాయకులు శనివారం మరమ్మతులు చేపట్టారు. మొండి వాగు వంతెన, గడ్డమీదితాండ వంతెన, సిరికొండ వెళ్లే మార్గంలో వంతెన వద్ద మొరం పోసి చదును చేయించారు. తూంపల్లి కప్పలవాగు వంతెన వద్ద పాకాల గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు మొరం పోయించారు. గోప్య తండా నుంచి గంట తండా వెళ్లే రోడ్డులో మొరం పోశారు. సర్పల్లి తండాలో పూర్తిగా నిండి ప్రమాదకరంగా మారిన చెరువు కట్టకు తండా గిరిజనులు మరమ్మతులు చేపట్టారు. కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు నల్ల బుచ్చన్న, శ్రీధర్, ఆకుల జగన్, కిశోర్‌గౌడ్, ఫారూఖ్, జీవన్, సంతోష్‌నాయక్ పాల్గొన్నారు.